ప్రచురణార్థమైన

భారతదేశ సర్వోన్నత న్యాయస్థానము
సివిల్ అప్పీలేట్ అధికార పరిధి
సివిల్ అప్పీలు సంఖ్యలు – 5133/2019
(ఎస్.ఎల్.పి.(సి) సంఖ్య నెం.30090/2018 నుండి వెలువడిన

వాసవీ ఇంజనీరింగ్ కాలేజీ తల్లి తండ్రుల సంఘము అప్పీలుదారు(లు)

మరియు

తెలంగాణా రాష్ట్రము మరియు ఇతరులు ప్రతివాదు (లు)

**సివిల్ అప్పీల్ సంఖ్య (లు) 5135/2019**

(ఎస్.ఎల్.పి. సంఖ్య 32626/2018)

తెలంగాణా రాష్ట్రము,ప్రిన్సిపాల్ సెక్రటరీ ఉన్నత విద్యాశాఖ, మరియు
ఇతరులు – అప్పీలు దారు(లు)

మరియు

వాసవీ విద్యా సంస్థ – ప్రతివాదు (లు)

సివిల్ అప్పీలు సంఖ్య (లు) 5134/2019
(ఎస్.ఎల్.పి.(సి) సంఖ్య. 31983/2018 నుండి వెలువడిన

తెలంగాణా రాష్ట్రము – అప్పీలు దారుడు

మరియు

శ్రీ విద్యా సంఘము మరియు ఇతరులు – ప్రతివాదులు

**తీర్పు**

**నవిన్** సిన్హా,**– న్యాయమూర్తి**

1. అనుమతి ఇవ్వబడినది.

2. ఈ న్యాయస్థానము ఇస్లామిక్ఎకాడమి ఆఫ్ ఎడ్యుకేషన్మరియుఇంకొకరు మరియుస్టేట్ ఆఫ్ కర్నాటక మరియు ఇతరులు (2003)6. ఎస్.సి.సి.697. నందలి తీర్పులో ప్రతి రాష్ట్రము నందలి సంస్థలకు, అందలి ప్రత్యేకముగా నియమితులైన , మండలి సహాయము లభించని అల్ప సంఖ్యాకులకు చెందిన మరియు ఉన్నత వర్గాలకు చెందిన విద్యాసంస్థలకు , ఫీజు విధానము , నియంత్రణ పై , ఆదేశించుట జరిగినది. తెలంగాణా విద్యా ప్రవేశము మరియు ఫీజు నియంత్రణ మండలి (ప్రేవేట్ ఎయిడ్ లేని వృత్తి విద్యాసంస్థలు ఇవ్వచూపిన వృత్తి విద్యా కోర్సులు) నిబంధనలు 2006 ( ఇక ముందు నిబంధనలుగా చెప్పబడునవి) అనునవి , సెక్షన్-15, సెక్షన్ 3 మరియు 7తో కలసి చదువబడిన, తెలంగాణా విద్యాసంస్థలు (విద్యా ప్రవేశము మరియు క్యాపిటేషన్ ఫీజు నిరోధక, నిబంధనలు) 1983, యాక్టు (ఇక ముందు నిబంధనలుగా చెప్పబడునవి) లోబడి, చట్టము చేయుట జరిగినది. రూల్ (నిబంధన) 4 (వి) ,కి లోబడి , మండలి వారు నిర్ణయి ంచిన ఫీజు స్వరూపమ గురించి,రాష్ట్రప్రభుత్వానికి, ప్రకటన నిమిత్తము సమాచారము ఇవ్వవలసి ఉన్నది.బి.ఇ. , మరియు బి.టెక్ కోర్సులకు గాను నిర్దేశించిన 2016-2017 మరియు 2018-2019 కాలానికి సంబంధించి, ఆ విధంగా ప్రకటించిన ఫీజు విధానమును , ప్రతివాది సంస్థలు సవాలు చేయగా , గౌరవ ఏక సభ్యన్యాయమూర్తి యొక్క సమ్మతి పొందలేక పోయినది. ఇట్టి వాజ్యము మండలికి తిప్పి పంపబడినది తిరిగి పరిగణనలోనికి తీసుకుని ,మండలి కొంత వెసులుబాటు అనుమతించగా , మరలా,అది సవాలు చేయబడినది. నిర్ధారణ సరిగా లేదని అభిప్రాయ పడుతు,గౌరవన్యాయమూర్తి,ఆత్మ సంతృప్తితో కూడిన ఫీజు స్వరూపము నిర్ధారణ చేయుట జరిగినది. వ్యధితులైన, తెలంగాణా ప్రభుత్వము మరియు ఫీజు నియంత్రణ మండలి , ద్విసభ్య ధర్మాసనం ముందు నిష్ఫలమైన ప్రతిఘటన చేయుట జరిగినది.తల్లితండ్రుల సంఘము కూడా ,సరాసరిగా, ఈ ఉత్తర్వులను ప్రతిఘటిస్తూ అనుమతి పొంది , ఈ న్యాయస్థానమును ఆశ్రయించుట వలన ఈ అప్పీళ్లువచ్చినవి.

3. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం తరపున హాజరైన గౌరవ సీనియర్ అడ్వకేటు ,శ్రీ.కె.రాధాకృష్ణన్, నిబంధనలు (టి.ఎ.ఎఫ్.ఆర్.సి.)ఏర్పాటు చేసిన ,వివరణాత్మకమార్గ నిర్దేశకములను అనుసరించి,ఏర్పడిన తెలంగాణా విద్యా ప్రవేశము మరియు ఫీజు క్రమబద్ధీకరణకు లోబడి ఉన్న ప్రేవేట్ ఎయిడ్–లేని వృత్తి విద్యాసంస్థలు నిర్దేశిత 2016-2017 నుండి 2018-2019 కాలానికి , ఫీజు ప్రతిపాదనలు చేయవలసి ఉన్నదని , ఆయన తన వాదన వినిపించుట జరిగినది. పరిస్థితులకు అనుగుణంగా ఇవ్వవలసిన సమాచారం విషయంలో ఒక విద్యాసంస్థ తన ప్రతిపాదనలను ఇచ్చు విషయంలో విసృత్తమైన ప్రక్రియను , మార్గదర్శకములను నిర్దేశించుచున్నవి విద్యార్థులు ,మరియు

విద్యాసంస్థల యొక్క శ్రేయస్సు , లాభాపేక్ష గాని , తలసరిఫీజు కాని లేవని , నిర్ధారణ కొరకు,టి.ఎ.ఎఫ్.ఆర్.సి., ఆలోచించవలసినవిషయము , సంతులిత ఫీజు స్వరూపము ఇవ్వటానికి ఆలోచించవలసిన విధానము. ఉన్నత న్యాయస్థానపు విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలోని మండలి, వివిధ రంగాలలో నిష్ణాతులైననిపుణులతో కూడిఉండును. ఫీజుస్వరూపము సంబంధించి., టి.ఎ.ఎఫ్.ఆర్.సి .,యొక్క సిఫార్సులను హై కోర్టు , సరియైన ఫీజు స్వరూపము పునర్మించుటకు టి.ఎ.ఎఫ్.ఆర్.సి . యొక్క అభిప్రాయం స్థాన ంలో తన అభిప్రాయాన్ని ప్రత్యామ్నాయము చేయుచూ , తన న్యాయ సమీక్షణాధి కారముల వినియోగ క్రమంలో జోక్యం చేసుకొని ఉండవల్సినది కాదు. తేదీ. 04-07-2016 , జి.ఓ.నెం.21 ద్వారా , ప్రతివాది విద్యాసంస్థలకు సంబంధించి,మూడు సంవత్సరముల బ్లాక్పిరియడ్కొరకు,తొలుత టి.ఎ.ఎఫ్.ఆర్.సి., చేసినరూ. 86000/- మరియు రూ.91,000/- ఫీజు స్వరూపముగా చెప్పిన నిర్ణయము, హైకోర్టు పునర్విచారణకుపంపినతరువాత అనగా 04-02-201నాడు , ఒక్కొక్కరికి ఏకత్వముగా ప్రతివిద్యార్థికి రూ.97 ,000/-గా పునర్నిర్ణయి ంచబడినది.టి.ఎ.ఎఫ్.ఆర్.సి., సంబంధిత అంశములను పరిగణించుటకు ,నిరాకరించుట ద్వారా నిరంకుశంగా ప్రవర్తించుట గాని , లేదా ప్రతివాది – సంస్థల తెర చాటున సేకరించిన సంబంధం లేని అంశములను విశ్వసించుట గాని చేయలేదు. టి.ఎ.ఎఫ్.ఆర్.సి., ప్రతివాది – సంస్థలతో సంప్రదింపులు , వారి నుండి వివరణలు కోరుతూ, ప్రవర్తిసున్నది. టి.ఎ.ఎఫ్.ఆర్.సి., చట్టంలోని నిబంధనలు గాని , నియమాలు గాని , మార్గదర్శకములు గాని , ఏవిధమైన మౌలిక గణాంక సూత్రములు ,విధానములు, వాటి ఉల్లంఘన గాని జరిగినట్లు హైకోర్టు చెప్పుట జరుగలేదు రిమాండ్ తరువాత 10% ద్రవ్యోల్బణము , మరియు 15% అదనపు సాయము , మొత్తం బ్లాక్ పిరియడుకు నిర్ణయించు విషయంలో టి.ఎ.ఎఫ్.ఆర్.సి., ప్రత్యేక పద్ధతి క్రమాన్ని స్వీకరించవలసి ఉండాల్సి ందని, అది నిరంకుశత్వమని అన్వయించుట తగదు. కేవలం మరొకఅభిప్రాయం తీసుకుని ఉండాల్సిందని, హైకోర్టు అభిప్రాయ పడినంత మాత్రన టి.ఎ.ఎఫ్.ఆర్.సి., యొక్క పరిధిని అనధికార ఆక్రమణచేసినదనిహైకోర్టును సమర్ధించలేము.

4. కేవలం , టి.ఎ.ఎఫ్.ఆర్.సి., నిర్ణయించినఫీజు స్వరూపము , న్యాయ సదృశ స్వభావం కలది గాను,రాజ్యాంగములోని 226 నిబంధనల క్రింద సవాలు చేయుటకు లోబడినది , అను విషయం , టి.ఎ.ఎఫ్.ఆర్.సి., మరియు ప్రతివాది సంస్థల మధ్య వివాద స్వభావం కలదని ఆరోపించదు. కొన్ని ప్రతిపాదనల తిరస్కరణ , వాటి నిజాయితీ , నిపుణుల అంగీకారం పొందలేక పోయినంత మాత్రన , ఫీజు నిర్ధారణ నిరంకుశమైనదని అనిపించుకోదు.

5. ప్రతివాది విద్యాసంస్థలు తరపున హాజరైన విజ్ఞులు ,వకీలు, శ్రీఎఫ్.ఎస్.నారీమాన్ , ఇప్పుడు మూడు సంవత్సరముల బ్లాక్ పిరియడ్ ముగిసిందని , మరియు వాస్తవ వ్యయములు

అందుబాటైనవని, తన వాదన సమర్పించినారు. టి.ఎ.ఎఫ్.ఆర్.సి., అనుమతించిన ఫీజు స్వరూపము వలన,ప్రతివాది విద్యాసంస్థలు అతి పెద్ద ఆర్థిక లోటులో పడుతారు. హైకోర్టు నిర్ణయించినరూ.1,60,00/– మరియు రూ. 1,37000/– ఫీజు స్వరూపము, ప్రతివాది సంస్థలను ఇంచు మించు లాభదశకు చేరుస్తుంది. అంగీకరించిన మూల సంవత్సర వ్యయానికి సంబంధించిన గత బ్లాక్ పిరియడ్ రూ.1,15,400/– లను ఫీజు స్వరూపము టి.ఎ.ఎఫ్.ఆర్.సి., సిఫార్సు చేసినది. పెరిగిన, లెక్క తేల్చిన వ్యయం రూ.29.26 కోట్ల రూపాయలుగా అంగీకరించి ,ఫీజు స్వరూపము రూ.97,000/–గా మాత్రమే సిఫార్సు చేయుట , ఆశ్చర్యకరము మరియు హాస్యాస్పదము,టి.ఎ.ఎఫ్.ఆర్.సి., బ్లాక్ పిరియడుకు ,10%శాతం ద్రవ్యోల్బణము , 15%శాతం అదనపు సహాయముగా , పద్ధతి క్రమ ప్రకారంగా , విద్యార్థికి రూ.1 ,58,675/– లుగా ఫీజు న్యాయబద్ధమైనది. రాష్ట్రములోని ప్రభుత్వ కళాశాల యొక్క వ్యయములు , మరియు రాష్ట్ర ప్రభుత్వము నుండి వారు పొందుచున్న సబ్సిడీ , అవి లేని ప్రతివాది సంస్థలు. ఫీజు ఒక్కటే వారి వ్యయములకు ధనము. తల్లిదండ్రుల సాలీనా ఆదాయం రెండు లక్షలు లేనివిద్యార్థులకుఅవసరమైనఫీజు రాష్ట్ర ప్రభుత్వముతిరిగి చెల్లించుట లేదు.

6. కేవలము, అంతిమ నిర్ణయానికి బద్ధుడౌతానని హామీ ఉన్నంత మాత్రన , హై కోర్టునిర్ణయించిన ఫీజు స్వరూపము సవాలు , నిషేధి ంచ జాలదని , తల్లిదండ్రుల సంఘము తరపున వాదన సమర్పించబడినది.

7. మేము , అందరి విన్నపములు స్వీకరించినాము. అధిక విలువ సంగ్రహణము కొరకు , ముఖ్య నిబంధనలు మరియు వాస్తవములకు సంక్షిప్త పునరాలోచన అత్యవసరము.

8. నిబంధన 3( i) ఏర్పాటు వలన జరిగిన టి.ఎ.ఎఫ్.ఆర్.సి., ఏర్పడిన తేదీ నుండి మూడు సంవత్సర కాలపరిమితి , నిబంధన 3( iii) లోబడి ఉండును. టి.ఎ.ఎఫ్.ఆర్.సి., నిబంధన 3 ( ii) నిర్దేశించి, అందు ఏర్పాటు ప్రకారం , ఇది హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వము , మరియు ఇతర సభ్యులతో ఉండును. తేదీ. 22-07-2015 గల జి.ఓ.నెం.26 వలన 2006 నిబంధనలు సవరింపబడెను. ప్రస్తుత కమిటీ నిర్మాణం ఈ క్రింది విధముగా కలదు :

ప్రవేశము మరియు క్రమబద్ధీకరణ కమిటీ (టి.ఎ.ఎఫ్.ఆర్.సి.) ఈ క్రింది విధముగా ఉండును:-

| | | |
|---|---|---|
| I) | విశ్రాంత హై కోర్టు న్యాయమూర్తి | అధ్యక్షుడు |
| II) | ఒక సాంకేతిక విద్యా నిపుణుడు | సభ్యుడు |
| III) | ఒక వైద్య విద్యా నిపుణుడు | సభ్యుడు |
| IV) | ఒక ఆర్థిక నిపుణుడు | సభ్యుడు |
| V) | ఒక న్యాయశాస్త్ర నిపుణుడు | సభ్యుడు |
| VI) | ఒక ఉపకులపతి | సభ్యుడు |
| VII) | ఒక ఆర్థిక శాఖ ప్రభుత్వ ప్రతినిధి | సభ్యుడు |
| VIII) | తెలంగాణా రాష్ట్ర ఉన్నత విద్యా మండలి, అధ్యక్షుడు | సభ్యుడు |
| IX) | అఖిల భారత సాంకేతిక విద్యా మండలినుండి ప్రతినిధి భారత దేశ వైద్య మండలి /భారతీయ న్యాయ వాదుల మండలిజాతీయ ఉపాధ్యాయ విద్యా మండలి( సంధర్భనుసారము) | సభ్యుడు |
| X) | అధ్యక్షుడు నిర్ణయించిన ప్రత్యేకహ్వానితుడు | సభ్యుడు |
| XI) | ప్రిన్సిపాల్ సెక్రటరీ / విద్యాశాఖ కార్యదర్శి వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ | సభ్యుడు |

9. ఒక విద్యాసంస్థ సమర్పించిన , ప్రతిపాదిత ఫీజు స్వరూపమునకు టి.ఎ.ఎఫ్.ఆర్.సి. , ఫీజు నిర్ధారణకు, నిబంధన – 4 వ్యవహరించును. సమర్పించిన ఫీజు స్వరూపము , న్యాయబద్ధమైనా , లేదా లాభాపేక్షతో కూడినదా , లేక క్యాపిటేషన్ ఫీజుగా ఉన్నదా అను విషయం , నిర్ణయించు అధికారము, నిబంధన , 4( ii), టి.ఎ.ఎఫ్.ఆర్.సి.కి కలిగియున్నది. ఫీజు నిర్దేశించుటలో , టి.ఎ.ఎఫ్.ఆర్.సి. పరిగణలోనికి తీసుకోవల్సినట్లు , నిబంధనలు 4 ( ii) మరియు 4( iv) కి లోబడి అగ్యతమై ఉన్నది.

“ 4( ii) విద్యాసంస్థ ప్రతిపాదించిన ఫీజు న్యాయబద్ధమైనదేనా, మరియు లాభాపేక్షక్రిందకి వచ్చునా. క్యాపిటేషన్ విధింపుగా ఉన్నదా అని టి.ఎ.ఎఫ్.ఆర్.సి. , నిర్ణయించును.

4(iv) ఫీజునిర్ధారించుటలో టి.ఎ.ఎఫ్.ఆర్.సి. ,ఈ క్రింది అంశములను పరిగణనలోనికితీసుకొనవలెను.

ఎ) వృత్తి విద్యాసంస్థ యొక్క ప్రదేశము

బి) వృత్తి విద్యా స్వభావము

సి) అందుబాటులో ఉన్నటువంటి మౌలిక సదుపాయముల వ్యయము

డి) పాలన, నిర్వహణ వ్యయము

ఇ) పెరుగుదల, అభివృద్ధి కొరకు కావల్సిన సమంజసమైన మిగులు నిధులు

ఎఫ్) కాల క్రమంలో ప్రభుత్వం చేయు ప్రకటన మేరకు , షెడ్యూలు కులాలు, షెడ్యూల్తెగలు , మరియు ఎప్పుడైనా,సామాజికంగా, మరియు విద్యాపరంగావెనుకబడినమరియు,సమాజంలోఇతర ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారికి , ఫీజు మాఫీ ఉన్నట్లైతే అందువల్ల కోల్పోయినఆదాయము.

జీ) ఏవైనా ఇతర సంబంధిత అంశములు

10. నిబంధన 3( vii) కు లోబడి , టి.ఎ.ఎఫ్.ఆర్.సి. , ఒక సంస్థ , ప్రతిపాదిత ఫీజు స్వరూపమును, కూర్చిన మార్గ నిర్దేశకములు , విపులము మరియు విస్తృతమైనవి. అధికఅవగాహన కొరకు మరియు అందలి మంచిని గ్రహించుటకు , మరియు టి.ఎ.ఎఫ్.ఆర్.సి. , నిర్వహణ కొరకు , వాటినే తిరిగి ఏర్పాటు చేసుకొనుట అందువలననే అవశ్యకము.

"తెలంగాణ ప్రవేశము మరియు ఫీజు క్రమబద్ధీకరణ కమిటీ (టి.ఎ.ఎఫ్.ఆర్.సి. ,) మార్గదర్శకములు

- 2016-2017 నుండి 2018-2019సం,,ల వరకు గల బ్లాక్ పిరియడుకు ,ఎయిడ్ – లేని తెలంగాణ రాష్ట్ర వృత్తి విద్యాసంస్థల ప్రతిపాదనలు చేయుటకొరకు.

- క్యాపిటేషన్ ఫీజు నిషేధ చట్టంలోని నిబంధనల ప్రకారం, ప్రభుత్వేతర ఎయిడ్– లేని విద్యాసంస్థలుఏ పేరు మీదైన, క్యాపిటేషన్ఫీజు వసూలు చట్ట వ్యతిరేకము.

- విద్యాసంస్థలు, తనిఖీచేయబడిన ఆదాయ వ్యయములు,తనిఖీ జరిగిన జమా– ఖర్చుల పట్టిక , సమీప పూర్వ 2014-2015 సం ,,రపు అభివృద్ధికి కావలసిన అవసరాలు మరియు జీతభత్యములు, వసతులు ఏర్పాటుకై వెచ్చించిన వ్యయము, ఇతర వివరములు (రసీదులు , బిల్లులు , వోచర్లు మొదలగు ఆధారములతో సహా) 2015-2016సం,,లకు ఉద్దేశించిన అంకెలు సమర్పించవలెను.

- పైన చెప్పిన ప్రధాన సూత్రముల దృష్ట్యా ప్రభుత్వేతర ఎయిడ్– లేని వృత్తి విద్యాసంస్థల ఫీజుప్రతిపాదనల,విలువ నిర్ధారించవలెను. సంస్థల యొక్క ఆదాయ వ్యయములు , ఏవిధమైన సొసైటీ / ట్రస్టుల యొక్కగొడుగు క్రింద సంస్థ ఏర్పాటు జరిగినదో , వాటి ఆధారంగా ప్రభుత్వేతర ఎయిడ్– లేని వృత్తి విద్యాసంస్థలు సమర్పించిన ఫీజు ప్రతిపాదనల విలువను నిర్ధారించు ఆవశ్యకత, అందువలననే కలదు.

- సంస్థలు మరియు విద్యార్థి సమాజముల యొక్క శ్రేయస్సు దృష్టిలో ఉంచుకుని.

ఈ క్రిందిసూత్రములను అవలంబి ంచవలెను.

ఎ) మొత్తము ఆర్థిక సమాచారము, వాణిజ్య (వృద్ధి) లెక్కల పద్ధతిలో సమర్పించవలసి ఉన్నది.

బి) ఏదేని , సంస్థ , గతంలో వేరేదైనా లెక్కల పద్ధతిని అనుసరించి ఉన్నట్లేయితే , మరియు ఫీజు నిర్ణయించుటకు , వాణిజ్య (వృద్ధి) లెక్కల పద్ధతికి మారినట్లయితే , తెలంగాణ ప్రవేశ మరియు ఫీజు క్రమబద్ధీకరణ కమిటీ (టి.ఎ.ఎఫ్.ఆర్.సి. ,) వారికి సమర్పించవలసిన , 2014-2015 మరియు 2015-2016 ఆర్థిక సంవత్సరానికి (యోచించిన)సంబంధించిన వ్యయము మొత్త ం, ఆర్థిక ప్రకటన / సమాచారము తయారు చేయునపుడు,లెక్కలోనికి తీసుకొనవలెను.

సి) ఆదాయ వ్యయము,సంస్థ ఆస్తుల విలువ తరుగుదలతో కలిపి ఫీజు నిర్ణయించుటజరుగును.బ్లాక్ పిరియడ్ 2016-2017 నుండి 2018-2019 కొరకు ఫీజు నిర్ణయించుటకు, క్రింది షెడ్యూళ్లలో ఇవ్వబడిన సమాచారము ఫీజు నిర్ణయించుటకు పరిగణలోనికి తీసుకొనబడును.

| నిర్దేశము | షెడ్యూలుకు సమర్పించవలసిన వివరములు |
|---|---|

| | |
|---|---|
| షెడ్యూలు –1 | ఆర్థిక సంవత్సరం 2014 – 2015 మరియు 2015 – 2016 నకు, సంస్థ కొరకు వసూలు చేసిన, అన్ని కార్యక్రమములకు ఫీజు వివరములు. |
| షెడ్యూలు –2 | 2014 – 2015 మరియు 2015 – 2016 సంవత్సరములకు సంస్థ యొక్క ఆదాయ వ్యయముల వివరణ. |
| షెడ్యూలు – 3 | 2014 – 2015 మరియు 2015 – 2016 సంవత్సరములకు సంఘం యొక్క ఆదాయ వ్యయముల వివరణ. |
| షెడ్యూలు – 4 | సంస్థ చెల్లించిన అర్హులైన అధ్యాపక సిబ్బంది జీత భత్యములు మరియు బకాయిలు ( పూర్తి ఉద్యోగుల వివరములతో సహా) |
| షెడ్యూలు – 5 | సంస్థ చెల్లించిన మిగతా అధ్యాపక సిబ్బందికి జీత భత్యములు మరియు బకాయిలు ( పూర్తి సిబ్బంది వివరాలతో సహా) |
| షెడ్యూలు – 6 | సంస్థ చెల్లించిన క్రమబద్ధీకరించిన ఉపాధ్యేయేతర సిబ్బంది జీత భత్యములు మరియు బకాయిలు ( పూర్తి సిబ్బంది వివరములతో సహా) |

| | |
|---|---|
| షెడ్యూలు – 7 | సంస్థ చెల్లించిన ఉపాధ్యేయేతర కాంట్రాక్టు సిబ్బంది జీత భత్యములు మరియు బకాయిలు ( పూర్తి సిబ్బంది వివరములతో ) |
| షెడ్యూలు – 8 | 2014 – 2015 మరియు 2015 – 2016 ఆర్థిక సంవత్సరములకు చెందిన,సంస్థ యొక్క పరిపాలన మరియు ఇతర వ్యయముల వివరణ. |
| షెడ్యూలు – 9 | 2014 – 2015 మరియు 2015 – 2016 ఆర్థిక సంవత్సరములకు సంస్థ యొక్క ఆర్థిక |

| | |
|---|---|
| | వ్యయానికి గాను వివరణ. |
| షెడ్యూలు –10 | స్థిరాస్తుల విలువలోని తరుగుదల షెడ్యూలు. |
| షెడ్యూలు – 11 | 2014 – 2015 మరియు 2015 – 2016 ఆర్థిక సంవత్సరానికిసంస్థ స్వీకరించిన నిధులు మరియు వినియోగముల వివరణ. |
| షెడ్యూలు – 12 | ప్రవాస భారతీయుల నుండి వసూలు చేసిన నిధుల స్థితి. |
| షెడ్యూలు – 13 | విద్యా వ్యాప్తికై అనుమతించిన 10% శాతం వినియోగము యొక్క స్థితి |
| షెడ్యూలు – 14 | సంస్థ యొక్క ఫిక్స్ డ్డిపాజిట్ల వివరములు |
| షెడ్యూలు – 15 | సంఘములు / బ్యాంకులు / ఆర్థిక సంస్థల నందు సంస్థ తీసుకున్న ఋణములు. |
| షెడ్యూలు – 16 | ఇతరుల నుండి సంస్థ తీసుకున్న ఋణముల వివరములు ( ప్రైవేట్ లోన్లు ) |
| షెడ్యూలు – 17 | సంస్థ యొక్క నిధులు / మూలధము యొక్క వివరములు |
| షెడ్యూలు – 18 | స్వీకరించిన గ్రాంట్లు మరియు వినియోగించిన సంస్థ |
| షెడ్యూలు – 19 | సంస్థ యొక్క ఆదాయ వ్యయ పట్టిక |
| షెడ్యూలు – 20 | సోసైటి యొక్క ఆదాయ వ్యయ పట్టిక |
| షెడ్యూలు – 21 | న్యాయ వ్యవహార వ్యయము |
| షెడ్యూలు – 22 | ఇతర సమాచారము ( విద్యార్థులు, ఫలితాలు మొదలగునవి ) |

బి) వ్యయానికి సంబంధించి, విస్తృతంగా, ఈ క్రింది విధంగా వర్గీకరణ చేయబడినది :–

ఎ) జీత భత్యముల విభాగము

i) ఎ.ఐ.సి.టి.ఇ., ప్రమాణముల ప్రకారం, 2014–2015 మరియు 2015–2016, ప్రమాణాల ప్రకారంగా,పూర్తిగా అర్హులైన అధ్యాపక విభాగంపైజీత భత్యములవ్యయము , వారి పదవీ విరమణ వయస్సు, అధ్యాపక – విద్యార్ధి నిష్పత్తితో కలుపుకొని మరియు ఉద్యోగ బలగంతో సహా.

ii)అర్హత, వయస్సు, పూర్తిగా అర్హులు కాని అధ్యాపక విభాగం, నిర్దేశించిన అధ్యాపక – విద్యార్ధి , నిష్పత్తి మించినపుడుమీదట వెచ్చించిన వ్యయము మొదలగునవి.

iii) క్రమబద్ధీకరించిన వేతనము కల్గిన అధ్యాపక – అధ్యాపకేతర ఉద్యోగుల నిర్దేశిత నిష్పత్తికి లోబడి ఉన్నవారి మీద, 2014–2015 మరియు2015– 2016 కు వెచ్చించిన వ్యయము , రిటైర్ మెంట్ వయస్సుతో సహా.

iv) ఏకీకృతమైన / ఒప్పందం వేతనము లేక పదవీ వయస్సుమీరినట్టి పునర్నియామకము , మరియు అధ్యాపక – అధ్యాపకేతర సిబ్బంది, నిష్పత్తి మించి ఉన్నవారిపై 2014–2015 మరియు 2015 – 2016 కైన వేతన వ్యయము.

v)అధ్యాపక విభాగానికి చెందిన వారికి వయో పరిమితి 65 సం,,లు, ఉపాధ్యాయేతర సిబ్బందికి 58సం,,లు, ఆఖరి స్థాయి సిబ్బందికి 60 సం,,లు ఉద్యోగ విరమణ వయో పరిమితి ఉండును.

vi) గడచిన సంవత్సర వేతన బకాయిలు మొత్తము వేతనములో కలుప కూడదు ,వేరుగా చూపవలెను.

1) అధ్యాపక – అధ్యాపకేతర సిబ్బంది వ్యయం పరిగణించటానికి, ఎ.ఐ.సి.టి.ఇ. / ఎన్.సి.టి.ఇ., మరియు భారత బార్ కౌన్సిల్ తదితరులు వంటి సంబంధిత సమర్ధ అధికారులు నిర్ణయించిన, సిబ్బంది ఏర్పాటును స్వీకరించాలి. ఈ పరిమితికి మించి నియమితులైన వ్యక్తులను, సంబంధిత ప్రొ ఫార్మాలో చూపించవలెను.
2) ఎ.ఐ.సి.టి.ఇ., మరియు ఎన్.సి.టి.ఇ., వంటి సమర్ధ అధికారులు విడుదల చేసిన ప్రకటన ప్రకారంగా అధ్యాపక విభాగం యొక్క ప్రమాణములు ఉండవలెను.
3) ఏ సందర్భంలోనైనా , ఏదైన ఒక ఉద్యోగి సేవలను ఒకటి కన్నా ఎక్కువ కార్యక్రమాలకు నివియోగించినట్లయితే అటువంటి వారి పేర్లను ఒక కార్యక్రమములోనే చూపవలెను.
4) అధ్యాపకవిభాగంలోని వారు అర్హత కల్గిన వారై ఉండాలి. వ్యయ నిమిత్తం, అర్హత లేని అధ్యాపక విభాగంలోని వారిని గణనలోనికి గాని / పరిగణనలో గాని ఉండరు.

5) అధ్యాపక విభాగం చెందినవారు పాన్ నెంబరు తప్పకకలిగి (తప్పనిసరిగా) ఉండాలి. అధ్యాపకేతర మరియు ఇతర సిబ్బంది , నెలవారీ వేతనము /గౌరవ వేతనము / ప్రతిఫలము రూ.25,000/- లు లేక ఎక్కువ ఉన్నట్లయితే , పాన్ వివరాలు ఇవ్వాలి. పాన్ లేనిచో / తప్పుడు పాన్ వివరాలు ఇచ్చినట్లయితే ఆ మేరకు వ్యయముఉపేక్షించబడును.

6) ఆధార్ కార్డు నెంబర్, అధ్యాపక అధ్యాపకేతర విభాగం కూడా తెలియ చేయాలి.

7) అధ్యాపక విభాగంలోని వారికి వేతనములు చెక్కు/బ్యాంకు ద్వారా మాత్రమే,వ్యయంనిమిత్తంఅంగీకరించబడును.ద్రవ్యరూపంలో చెల్లింపులు , ఆధారములతో కూడి ఉండాలి.

8) అధ్యాపకేతర సిబ్బంది విషయంలో నెలసరి గౌరవ వేతనము / వేతనము, ప్రతిఫలము వంటివి ఏవైనా రూ,, 25,000/- అంతకు మించి చెల్లింపులు చెక్కు/ బ్యాంకు ద్వారా జరగాలి. ద్రవ్య రూపంలో చెల్లింపులు, ఆధారములకు లోబడి ఉండవలెను.

9) తేదీ. 01-04-2015 నుండి 30-11-2015. కాలానికి సమర్పించిన ఆడిట్ చేసిన ఆర్థిక పత్రము, తేదీ. 01-12-2015 నుండి 01-03-2016 కాలానికి యోజనచేసినఆర్థిక ప్రతములు, సంస్థ యొక్క వ్యయములు లెక్కించుటకు ఆధారము.

10) 2014-2015 మరియు 2015-2016 ఆర్థిక సంవత్సరముల ఆడిట్ చేయబడిన ఆర్థిక పత్రము, ఒక సంస్థ యొక్క వ్యయముల లెక్కింపునకు ఆధారము.

11) ఫీజు ప్రతిపాదనలతో పాటు , ఆడిట్ చేయబడిన , 2014-2015 మరియు 2015-2016 ఆర్థిక సంవత్సరముల, ఆర్థిక పత్రములు కూడా సమర్పించవలెను.

12) ఫీజు ప్రతిపాదనలతో పాటు 2013-2014 మరియు 2014-2015 ఆర్థిక సంవత్సరములకు చెందిన , మదింపు సంవత్సరములు 2013-2014 మరియు 2014-2015లకు చెందిన ఆదాయపు పన్ను శాఖకు సమర్పించిన , రిటర్న్ లకు చెందిన తిరుగు రసీదు, ఫారం – 10బితో పాటు సమర్పించవలెను.

13) ఆడిట్ నివేదికలో , ఆడిటర్ యొక్క సంతకం , అతని పేరు , ఐ.సి.ఏ.ఐ. , సభ్యత మరియు ఈ క్రింది సమాచారము కలిగి ఉండవలెను :-

i) ఆడిటర్ యొక్క పాన్ నెంబర్, అతని

ii) ఈ – మెయిల్ గుర్తింపు

iii) ఫోన్ నెంబర్ వాణిజ్య సంస్థలో ఆడిటర్ భాగ్యస్వామి ఐనట్లయితే , ఈ క్రింది అదనపు వివరములు ఇవ్వవలెను :

ఎ) సంస్థ యొక్క ఐ.సి.ఎ.ఐ గుర్తింపు సంఖ్య

బి) సంస్థ పాన్ సంఖ్య

సి) సంస్థ యొక్క ఈ – మెయిల్ గుర్తింపు

గమనిక :-

ఎ) పైన చెప్పిన వివరములు సమర్పించకుండనట్లయితే,ఆడిటర్ యొక్కనివేదిక పరిగణించబడదు మరియు ఫీజు ప్రతిపాదన,పరిశీలన లేకుండ గానే తిరస్కరించబడును.

బి) టి.ఎ.ఎఫ్.ఆర్.సి. , కి ఆడిటర్ యొక్క ఉనికిని గాని , అతను/ఆమె నుండి అనుసరించుటకుఆదేశాలు ఇచ్చు అధికారము కలదు, సంబంధిత ఖర్చులు ఏమైనాఉన్నట్లైతే,సంబంధించిన సంస్థ చెల్లించవలెను.అవసరమైనప్పుడు ఆడిటర్ ను తీసుకురావసిన భాద్యత సంస్థకే చెందును.

- ఏదైనా సంస్థ ఒకటి కన్నా ప్రోగ్రాములు నడిపినట్లయితే,మొత్తం వ్యయం రెండుగా విభజించ వచ్చును,సంబంధిత షెడ్యూళ్లలోప్రతిబింబించవచ్చును,రెండుగా చేసిన వ్యయాన్ని అధీకృతగణకుడు ధృవీకరించాలి. స్పష్టమైన విభజన లేనపుడు ప్రతిపాదన తిరస్కరించబడును.మొత్తం వివరణలు ఆన్ లైన్ ద్వారా స్వీకరించబడును. కానీ , అప్ లోడ్ చేసిన సమాచారం యొక్క హార్డ్ కాపీ,(ఎక్కడ అవసరంఐతేఅక్కడ)ఆడిటర్ / కార్యదర్శి కరస్పాండెంట్ / డైరెక్టర్/ప్రిన్సిపాల్యొక్క సంతకములతో,నిర్దేశించిన,ప్రోగ్రామ్ వారీగా ప్రాసెస్ చేయటానికి కావలసిన రుసుములుచెల్లించవలెను.

- " తెలంగాణా ప్రవేశ, మరియు ఫీజు క్రమబద్ధీకరణ (టి.ఎ.ఎఫ్.ఆర్.సి.,)కి చెందిన హైదరబాద్, శాంతినగర్ బ్రాంచికి చెందిన , ఐ.ఎఫ్.సి. కోడ్ ఎస్.బి.హెచ్.వై.0020070తోకూడిన , అకౌంట్ నెం.62436164496లో జమ జరుగునట్లు చేయవలెను.
- ఏదైనా,సొసైటీ / ట్రస్టు , ఒకటికి మించి సంస్థలు నడుపుతున్నాట్లయితే , డాటా /సమాచారము , సంస్థ వారీగా సమర్పించవలెను.

గమనిక: వివిధ ప్రోగ్రాములకు , పైన చెప్పిన షెడ్యూళ్లను , వివిధ కార్యక్రమములను కోర్సు సంవత్సరముల కాలపరిమితి మార్చుకుంటూ, ఉపయోగించుకొనవచ్చును. ఉదాహరణకు నాల్గు సంవత్సరాల అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులు (లేటరల్ ఎంట్రికి మూడు సంవత్సరముల) మరియు పి.జి. ప్రోగ్రామ్ కు రెండు సంవత్సరములు మొదలగునవి.

**గమనిక:**

- విద్యార్థుల విద్యకు ప్రత్యక్షంగా సంబంధించని, ఏవిధమైన వ్యయము లెక్కించబడదు.
- రాబోవు బ్లాక్ పిరియడ్ కు, సంస్థ చేయు, వాణిజ్య ప్రకటనలకు, పరికరముల కొనుగోలును, బ్లాక్ పిరియడ్ కాలంలో కొత్త ఉద్యోగాలను భర్తీచేయుటకు ,విద్యావ్యాప్తి నిర్దేశించిననిధులనుండి వినియోగించవలెను.
- ఆర్థిక సంవత్సరములు 2014-2015 మరియు 2015-2016 మధ్య వృద్ధి శాతమును , ఆర్థిక సంవత్సరము 2015-2016 సంబంధించి వ్యయ నిర్ణయానికి గణంలోనికి తీసుకొనబడును. కానీ, ఆడిట్ చేయబడిన కాలము 01-04-2015 నుండి 30-11-2015 కాలానికి, మరియు యోజనచేసిన ,01-12-2015 నుండి 31-03-2016 కాలానికి, ఆదాయ మరియు వ్యయములు సమర్పించవలెను.
- అధ్యాపక సిబ్బందికి వేతన చెల్లింపు షెడ్యూలులో చేర్చబడినవారు
  - i) అర్హత కల్గిన వారు
  - ii) అర్హతలేని వారు
- అంతర్గత నిధులు సంబంధించి, సొసైటీల నుండి ఇవ్వబడిన ఋణములపై వడ్డీ గుర్తింపులోనికి తీసుకొనబడదు.
- ఒకసంస్థ,ఒకటి కన్నా ఎక్కువ కోర్సు/ప్రోగ్రామునడుపుతున్నపుడు ,ఫీజుప్రతిపాదనలతో పాటుగా, ఆదాయ వ్యయ పత్రము , మరియు బ్యాలెన్స్ షీట్ లను రెండుగా విభజించి , మరియు అట్లు విభజింపబడినవాటిని ఆడిటర్ ధృవీకరించిన మీదట సమర్పించవలెను. ఆ విధంగా కానిచో అది వెంటనే తిరస్కరించబడును.
- ప్రతిపాదనతో పాటుగా,ఫారం 24- క్యూ మరియు ఫారం 26-క్యూతో కూడిన మూలము నుండి మినహాయించబడిన ఆదాయపు పన్ను చట్టమునకు లోబడి సంవత్సరిక ఆదాయ పన్ను వివరములు సమర్పించవలెను.

- భవనాలపై బాడుగ లేక విలువ తరుగుదల అనుమతించబడును. బాడుగకు సంబంధించి , ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ , ఆర్. మరియు బి శాఖ నుండి బాడుగ నిర్ణయ ధృవపత్రము మరియు , రిజిస్టర్ చేసిన బాడుగ ఒప్పందము కూడా సమర్పించవలెను.
- ఏ విధమైన సమతుల్యమైన ఆదాయము వ్యయము చూపని యెడల, ఎటువంటి వ్యయానికైనా దానికి సమతుల్యమైన ఆదాయం ఉన్నట్లైతే అది అనుమతింపడదు.
- సాధారణ సమాచార పత్రంలోని, బ్లాక్ పిరియడ్ 2016-2017 నుండి 2018-2019కు,ప్రతిపాదిత (కోర్సు వారీ) ఫీజు,కాలము నింపవలసిన విషయం ఆదేశ పూర్వకము.

ప్రోఫార్మా నింపుటకు ఆచరించవసిన విధానము :-

i) సంస్థకు కన్వీనర్లు కేటాయించిన కోడ్ ఉపయోగించు కొనవలెను, ఉదాహరణకు ఇంజనీరింగ్ కళాశాలలకు ఇ.ఎ.ఎమ్.సి.ఇ.టి. / కోడ్.

ii) ఆర్థిక విషయ వివరములు రూపాయలలో మాత్రమే చూపవలెను.

iii)ఒక్కొక్క విద్యార్ధి చొప్పున ప్రతిపాదించిన ఫీజు ప్రోగామ్ వారీగాఉండవలెనుమరియు బ్లాక్ పిరియడ్ 2016 - 2019 సంబంధించినది సాధారణ సమాచార పత్రంలో చూపవలెను.

iv) 2014-2015 సంవత్సరానికి ఆడిట్ చేయబడిన ఆర్థిక పత్రము , 01-04-2015 నుండి 30-11-2015 మరియు 01-12-2015 నుండి 31-03-2016 పిరియడుకు యోజన చేసిన మరియు , సోసైటి / ట్రస్టుకు చెందిన / సెక్రటరీ / కరస్పాండెంట్ ధృవీకరించిన లెక్కలు కూడా సమర్పించవలెను. సంస్థకు చెందిన సమాచారముతో పాటు, ఫీజు ప్రతిపాదన , మరియు స్టేట్ మెంట్ యొక్క స్కాన్ చేసిన ప్రతినిసమర్పించవలెను.

v) ఒక వేళ సంస్థ అసంపూర్ణ డాటా సమర్పించినా , నిర్దేశించిన ప్రక్రియ రుసుములు చెల్లించకపోయినా అటువంటి , ఫీజు ప్రతిపాదనలు స్వీకరించబడవు. మరియు ఉపేక్షింపబడును.

ఫీజు ప్రతి పాదనలతో పాటు సంస్థ ఈ క్రింది పత్రములు సమర్పించవలెను:-

1) పూర్తిగా నింపిన ఫార్మేట్ మరియు, సంస్థ సెక్రటరీ / కరస్పాండెంట్ /డైరెక్టర్ / ప్రిన్సిపాల్ సంతకము చేసి ఉండవలెను :

2) ప్రక్రియ రుసుములు చెల్లించినట్లు ఆధారము :

3) 2014-2015 మరియు 01-04-2015 నుండి 30-11-2015 కాలానికి ఆడిట్ కాబడిన ఆర్థిక పత్రము మరియు 01-12-2015 నుండి 31-03-2016 కాలానికి యోజన చేసిన లెక్కలు , సోసైటి / ట్రస్టు యొక్క సెక్రటరీ /కరస్పాండె ంట్ ధృవీకరించినవి తప్పక సమర్పించవలెను.

4) అధీకృత అధికారి మంజూరు చేసిన , ప్రతి ఒక్క కోర్సు ప్రకారం తీసుకొను ప్రవేశముల వివరములు ఇవ్వవలెను.

5) ప్రోగ్రామ్ వారీగా అనుబంధీకరణ యొక్క ప్రస్తుత హోదా వివరములు సమర్పించవలెను.

6) ఏవైనా ఇతరసమాచారము /పత్రములుఉన్నట్లయితే

(వివరించవలెను)

7) గౌరవ ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం డబ్ల్యూపి.నెం. 16547/10 మొదలగు వాటికి సంబంధించి తేదీ. 29-10-2011 నాటి ద్విసభ్య ధర్మాసనం తీర్పు మరియు 2012 (3) ఎ.ఎల్.టి. 686 (డి.బి.) నందు ప్రచురితమైన , ఈ క్రింది ఉత్తర్వులను విద్యాసంస్థల దృష్టికి తీసుక రాబడినవి :-

"..... ప్రతి స్పందన చూపని సంస్థ , మరియు ఆదాయ వ్యయ పత్రములు , ఆడిట్ చేయబడిన ఆదాయ వ్యయ పట్టికలు , అతి సమీప తదుపరి సంవత్సరపు అభివృద్ధికి కావలసిన అవసరములు, జీతభత్యములు , సదుపాయములు , మరియు ఇతర , నిర్దిష్టము చేసిన వాటిపై జరిగిన వ్యయము ( రసీదులు , ఓచర్లు , లేక బిల్లులు , వంటి ఆధారములతో కూడి ) సమర్పించని సంస్థలు, ఏవిధమైన ఫీజు వసూలు చేయుట అనుమతింపబడదు........."

ఈ తీర్పు ప్రకారం , అందలి , షరతుల అనుసరించి , పైన చెప్పిన వివరములు ఇచ్చుటలో విఫలమైన, ప్రతిపాదనలలో అసంపూర్ణ వివరములు ఇచ్చిన , సంస్థ / కాలేజీ , ఫీజు నిర్ణయించుట విద్యార్థుల నుండి బ్లాక్ పిరియడ్ 2016-2017 మరియు 2018-2019కు ఏవిధమైన ఫీజు వసూలు చేయుట అనుమతించబడదు.

11) ప్రతివాది సంస్థలతో చర్చలు తరువాత , వారి నుండి వివరణలు కోరిన తరువాత , తేదీ.04-07-2016 నాటి ప్రకటన ద్వారా టి.ఎ.ఎఫ్.ఆర్.సి. , తొలుత బ్లాక్ పిరియడుకు , సంవత్సరిక ఫీజును

రూ,, 86000/– మరియు రూ ,, 91 ,000/– లుగా , నిర్ణయించినారు. స్వభావ రీత్యా , ఫీజు స్వరూపము నిర్ణయము ,న్యాయస్థాన తీర్పుతో పోలినది , టి.ఎ.ఎఫ్.ఆర్.సి. , ఫీజు స్వరూపము నిర్ణయము, ఏదేనిసంస్థ యొక్క విభేధము ,అట్టి నిర్ణయాన్ని నిరంకుశమైనది , వివాద సృష్టికి మూలమని, వాస్తవముగా అనలేము , కానీ , సముచితమైన కేసులో , న్యాయసమీక్ష , వినియోగించుట ద్వారా, పున:పరిశీలన కోరవచ్చును. బ్లాకు పిరియడుకు నిర్ణయించిన ఫీజు స్వరూపము లోపములతో ఉన్నదని, తొలుత ఏక సభ్య న్యాయమూర్తి అభిప్రాయపడుతూ , తేదీ. 14–11–2016 ఉత్తర్వులు ద్వారా తిరిగి నిర్ణయమునకు పంపబడినది , తదుపరి టి.ఎ.ఎఫ్.ఆర్.సి. , అందరికి ఒకే విధముగా , బ్లాకు పిరియడుకు , సంవత్సరానికి , విద్యార్ధికి రూ ,, 97,000/–లుగా, తేదీ. 04–02–2017 నాటి ప్రకటన ద్వారా నిర్ణయించబడిన, ఉత్తర్వులను తిరిగి ప్రతివాది సంస్థలు సవాలు చేయుట జరిగినది.

12. హై కోర్టు , టి.ఎ.ఎఫ్.ఆర్.సి., యొక్క తాజా సిఫార్సులను వ్యతిరేకిస్తూ , తాజా గణాంక లెక్కింపు పద్ధతిలో, టి.ఎ.ఎఫ్.ఆర్.సి. , యొక్క ప్రత్యేక అధికారిక పరిధిలో ఉన్న ,బ్లాక్ పిరియడుకు ఫీజు స్వరూపాన్ని రూ ,, 1 ,37,000/–లుగా, తనంతట తానుగా స్వీకరించినది టి.ఎ.ఎఫ్.ఆర్.సి. , ముందుగానే, సంస్థల ప్రతినిధులతో సంప్రదింపులు ,స్పష్టీకరణలు కోరుతూ చర్య చేపట్టుట జరిగినది. సంస్థలకు లెక్కల వివరాలు అందుబాటులో ఉంచుట జరిగినది. గతంలో 10% శాతం. ద్రవ్యోల్బణము, 15% హెచ్చుదల , మొత్తం వ్యయం , ఆధారంగా లెక్కించుట ,దానిని మదింపు ఆధారంగా, చేయుటకు ప్రస్తుత వ్యయాన్ని , ఆదాయంగా బదులు మార్చి ,గతసంవత్సరాలకు పోల్చుతూ, జరిగిన విధానం ,కారణం లేకుండా , ముందుస్తు సమాచారం ఇవ్వకుండా,టి.ఎ.ఎఫ్.ఆర్.సి., అవలంభించిన పద్ధతి క్రమంలో చేసిన మార్పులను , హై కోర్టు న్యాయబద్ధమైనది కాదని చెప్పుట జరిగినది. చట్టములోని అంశములు గాని , నియమములు గాని , మార్గదర్శకములు గాని , సహజ న్యాయ సిద్ధాంతము గాని , మౌలిక అర్ధశాస్త్రము మరియు లెక్కించు విషయంలో గాని, టి.ఎ.ఎఫ్.ఆర్.సి., విరుద్ధంగా ప్రవర్తించినట్లు హైకోర్టు ఎలాంటి నివేదిక ఇవ్వటం , జరుగలేదు, అయినప్పటికి సమంజసమైన , కొరదలచిన ,లేక న్యాయబద్ధమైనదిగా , తనదైన ముగింపు ఇచ్చినది. హై కోర్టు , స్వయంగా , టి.ఎ.ఎఫ్.ఆర్.సి. , యొక్క ప్రక్రియాత్మక నిజాయితీని గాని , సదుద్దేశమును గాని , అనుమానింప లేమని వెల్లడించినది. తదుపరి రూ ,, 4 ,53,54,741–00లు ఆదాయమునకు గాను,తత్సమానమైన వ్యయం యొక్క లెక్కలు లేకుండగానే, తెలియ వచ్చింది, దానినే ఫీజు స్వరూపం నిర్ణయాన్ని గణనలోనికి తీసుకొనబడినది. దానిని తత్సమానమైన వ్యయానికి లెక్కల అంకెలు లేకుండా రిమాండ్ తరువాత , తిరిగి దానిని ప్రశ్నించగా , అది మరలా తిరస్కారానికి దారి

తీసినది. ప్రతి సంవత్సరానికి , బ్లాకు పిరియడుకు , ద్రవ్యోల్బణము, మరియు సడలింపులను విడివిడిగా చూపించాలనే కారణం మీద దానికి ముగింపు ఇవ్వటం అనేది పూర్తిగా నిరాధారమైనది.

13) అఖిల భారత సాంకేతిక విద్యామండలి ( ఇక నుండి ఎ.ఐ.సి.టి.ఇ.గా చెప్పబడు) ప్రమాణాలకు లోబడి, 356 ఉపాధ్యాయులకు మించి , 58 అదనపు ఉపాధ్యాయ అవసరాలకు కావలసిన రూ ,, 1,39,20,000/-లు కొరకు అనుమతి నిరాకరణకు , అది ఎ.ఐ.సి.టి.ఇ. ,అధికార పరిధిలోనిదనిటి.ఎ.ఎఫ్.ఆర్.సి., కాదని అభిప్రాయ పడుతూ , హై కోర్టు దానిని రద్దు చేసినది.టి.ఎ.ఎఫ్.ఆర్.సి.,లో ఇతర రంగములకు చెందిన వారితో పాటు , ఎ.ఐ.సి.టి.ఇ. , నుండి కూడా, సంబంధిత నిపుణులతో కూడి ఉండును, మరియు సంబంధిత సంస్థల నుండి సమర్పించబడిన వివరములు, సంబంధిత ఉద్యోగులకు కావలసిన అర్హతలు లేవని తిరస్కరి ంచబడిన సందర్భంలో , ఇంతకు పూర్వము తేదీ.22-10-2016 నాడు టి.ఎ.ఎఫ్.ఆర్.సి. , తెలియ చేసిన విషయం , హైకోర్టు ఉపేక్షించుట జరిగినది. పైన ఉదహరించిన మార్గదర్శకములను బట్టి ప్రత్యేకంగా బి(ఎ) ఈ విషయంలో టి.ఎ.ఎఫ్.ఆర్.సి. , సరిగానే తన అధికార పరిధిలోనే ఉన్నదని , విషాదమౌతున్నది , ఎ.ఐ.సి.టి.ఇ., నిబంధనల ప్రకారం , ఉపాధ్యాయ బలగము , అర్హతలు , అనుమతించబడు వ్యయము,శ్రేష్ఠమైన అర్హతలు కల్గిన అధ్యాపకుల ప్రాముఖ్యత , కిక్కిరిసినట్లుగా లేకుండా ఉండాలని గట్టిగా చెప్పవలసిన అగత్యం లేదు. అధ్యాపకుడు పునాదిరాయి వంటివాడు, దేశ భవితవ్యం దాని మిదే నిర్మించబడుతుంది. యాదృశ్చిక దృక్పధంతో హై కోర్టు పొరపాటుగా వ్యవహరించినది.

14) తన అవసరాలకు అనుగుణంగా ఒక సంస్థ తన ఫీజు స్వరూపాన్ని నిర్ణయించుకునే విశిష్టాధికారము తన దేననే వాస్తవాన్ని హై కోర్టు ఉద్ఘాటించి చెప్పటం జరిగినది. మరియు టి.ఎ.ఎఫ్.ఆర్.సి., ఒక చార్టడ్ అక్కౌంటెంట్ మాదిరిగా దాన్ని పరిశీలించ జలాదు. ఒక విద్యా సంస్థకు, ఫీజు స్వరూపం నిర్ణయించుటలో , న్యాయపూర్వకమైన వెసులుబాటు ఇవ్వవలసి ఉందని , పునరుద్ఘాటించవలసిన అవసరం లేదు. కాని అటువంటి వెసులుబాటును , సంస్థ యొక్క కోరిక , లేక హక్కులతో సమానమైనది అనజాలము. ఒక సంస్థ సమర్పించిన ఫీజు స్వరూపము , న్యాయమైనదా , కాదా, మరియు అది లాభాపేక్షతో కూడినదా లేక కేపిటేషన్ ఫీజా , అని నిర్ణాయించు అధికారము , నిబంధన 4( ii) టి.ఎ.ఎఫ్.ఆర్.సి. , యొక్క అధికార పరిధికి స్థిర పరిచినది. ప్రతిపాదిత ఫీజు స్వరూపం యొక్క సమర్ధనీయతను నిర్ణాయించుటలో ,అక్కౌంట్ స్టేట్ మెంటులను , పరీక్ష మరియు పరిశీలించుట నుండి నిరోధించుటలో , అధికారిక పరిధిని తగ్గించుట అని చెప్పుట మరియు కేవలం,పరిశీలించుట మరియు వ్యాఖ్యానించుటకు మాత్రమే పరిమితి కుదించుట అను విషయం ,

టి.ఎ.ఎఫ్.ఆర్.సి., యొక్క అధికార పరిధిని పూర్తిగా వెనుకకు తీసుకొనుటతో సమానము. అక్రమ లాభార్జన మరియు క్యాపిటేషన్ ఫీజు వలె కాకుండా , న్యాయ పూర్వకమైన ఫీజు స్వరూపంగా ఉందునట్లు జాగ్రత్త వహించుట , టి.ఎ.ఎఫ్.ఆర్.సి. , యొక్క ఉద్దేశము.స్థాన బలిమి వినియోగించి పరిస్థితులను ప్రయోజనకరంగా చేసుకుని , అత్యంత నమ్మశక్యం కాని , అత్యంత ఆమోద యోగ్యం కానట్టి, ధరలను అనుకూలంగా మారల్చుకొనుట ద్వారా ధరలను పెంచి , అసంబద్ధమైన ఆక్రమ లాభాలను పొందుట జరుగుతున్నది. దానికి విరుద్ధంగా , 10% శాతం ద్రవ్యోల్బణము మరియు 15% శాతము అధికంగా టి.ఎ.ఎఫ్.ఆర్.సి., అనుమతించుట, ఆర్థిక లాభదాయకత, సమంజస లాభం అను అంశములు, మరియు సంస్థ నిర్వహించు పద్ధతి క్రమము లేక సంస్థ యొక్క ఎక్కువ అభివృద్ధి అనునవి అనవసరమైన అక్రమ లాభదాయకతతో విభిన్నమైనవి. క్రమబద్ధీకరణ అధికారము , అక్రమ లాభార్జనకు అనుమతించనప్పుడు , నిబంధన 4( ii) (ఇ) లోని ఏర్పాటు రీత్యా అది ,కార్యకలపాల యొక్క అంతర్గత , స్వభావరీత్యా , ఆర్థిక లాభార్జన యొక్క అవశ్యకతను పరిగణించవలసి ఉన్నది. ఈ విషయంలో టి.ఎ.ఎఫ్.ఆర్.సి., పొరపాటు చేసినట్లుగా మేము భావించుట లేదు.

15) నిర్ణయించిన మార్గదర్శకములకు లోబడి ప్రతిపాదిత ఫీజు స్వరూపానికి సంబంధించి , విద్యాసంస్థల నుండి ,టి.ఎ.ఎఫ్.ఆర్.సి., కోరిన వివరణాత్మక , మరియు విస్తృతమైన సమాచారము , ఇంతకు ముందే పైన చెప్పిన విధంగా గమనించబడినది. తుది నిర్ణయానికి ముందుగానే,టి.ఎ.ఎఫ్.ఆర్.సి., ప్రతివాది సంస్థల యొక్క ప్రతి నిధులతో కూడా పరస్పర స్పందన మరియు వివరణములు కోరుట జరిగినది. టి.ఎ.ఎఫ్.ఆర్.సి. ,ని చార్టెడ్ అక్కౌంటుగా పరిశీలన చేయుట నుండి , మినహాయించుటను నిరోధించుటకు చేసిన ప్రతిపాదన ,ఒక సంస్థ నుండి తనకు వచ్చిన ప్రతిపాదన , యొక్క సమర్ధనీయత , చాలా విస్తృతమైన ప్రతివాదన , అటువంటిదిటి.ఎ.ఎఫ్.ఆర్.సి., యొక్క శాసన బద్ధమైన నిధులకు ఆటంకము కలిగించే అవకాశంతో నిండి ఉండిటి.ఎ.ఎఫ్.ఆర్.సి. ,ని కోరలు లేని పులిగా చేయును. వేరు మాటలలో చెప్పాలంటే , ప్రతిపాదనల పరిశీలనటి.ఎ.ఎఫ్.ఆర్.సి., చేతనే చేయిoచబడాలి, అది కూడా, విద్యాసంస్థకు సముచిత రీతిలో, ధీటుగాను ఉండి తీరాలి , అంతే కాని చార్టెడ్ లెక్కలు గణించుటకు చెందిన సంగ్రహ సూత్రాలను కఠినంగా అనుసరించుట కాకుండా, కొంత సులభ తరముగా కల్గి ఉండాలి.

16) మా ఆలోచనాత్మకమైన అభిప్రాయం ప్రకారం , న్యాయ సమీక్షా అధికార వినియోగక్రమంలో,టి.ఎ.ఎఫ్.ఆర్.సి., నిశ్చయించిన , రాష్ట్ర ప్రభుత్వ ఆమోదం పొందియున్న ఫీజు స్వరూపాన్ని పరీక్షించ గల కోర్టు యొక్క పరిమితి మరియు అధికార పరిధి అనునవి , వివాదంలోని

క్లిష్టమైన అంశము. టి.ఎ.ఎఫ్ఆర్.సి. , అనబడు శాసనబద్ధమైన సంస్థ , విశాంత్ర హై కోర్టు న్యాయమూర్తి నేతృత్వంతో పాటు , వివిధ రంగాలకు చెందిన నిపుణులు మరియు అందులో ఆర్థిక రంగం నుండి ఇద్దరు మరియు ఆ ఇద్దరిలోఒకరు ప్రభుత్వ ం నుండి ఉండేదరు. ఆ విషయంలో ప్రభుత్వం ప్రకటించిన నిబంధనలు ప్రకారంగా , నిబంధన3( vii), తన స్వంత క్రమపద్ధతిని కూర్చుకొనుటకు టి.ఎ.ఎఫ్ఆర్.సి. , అధికారాన్ని సంక్రమింప చేయుచున్నది , తదనుసారంగా ఫీజు నిశ్చయించుటకు మార్గదర్శకాలను అది నిర్మించుకొనుచున్నది. న్యాయ సదృశ్యమైన నిర్ణయము చేసే ప్రక్రియ యొక్క ఫలితమే , టి.ఎ.ఎఫ్ఆర్.సి., యొక్క సిఫార్సులు , అవి నిస్స ందేహంగా, న్యాయసమీక్ష ద్వారా కోర్టు యొక్క అధికార పరిధికి లోబడి ఉండును , అందుచేత ,రాజ్యాంగములోని నిబంధన 14,కు నిబద్ధమై , మరియు సముచితత్వము , న్యాయమైన రాజ్యాంగ సూత్రములకు లోబడి ఉన్నదని నిశ్చయపరచును.

17) న్యాయ సమీక్ష అనునది , నిర్ణయము–చేయు ప్రక్రియకు విరుద్ధంగా మాత్రమే గాని, నిర్ణయము యొక్క శ్రేష్టతపై మాత్రము కాదు అనువిషయం అందరికి తెలిసినదే. నిర్ణయ ప్రక్రియ లోపముతో కూడినట్లయితే, ఇతర విషయములతో పాటు న్యాయ సూత్రముల అతిక్రమణ వలన , నిర్ణేత అధికార అతిక్రమణ చేసినట్లయితే , అనవసర పత్రములు స్వీకరించి , అవసరమైన పత్రములను తిరిస్కరించినా, బాధితుడికి తెలియకుండా పత్రములను స్వీకరించినా , లేక ఎటువంటి హేతువాద వ్యక్తి కూడా అటువంటి నిర్ణయానికి రాలేదని , అనిపించే పరిస్థితిలో , కోర్టు అడుగు పెట్టి అట్టి నిర్ణయాన్ని రద్దు చేయుట ద్వారా , తప్పును సవరించి , నిర్ణేత నుండి చట్టప్రకారం తాజా తీర్పును కోరవచ్చును. కోర్టు న్యాయ సమీక్ష అనే ముసుగులో వచ్చి , తీర్పు–నిర్ణేత యొక్క అధికార పరిధిని అతిక్రమించి, తానుగా తీర్పు ఇవ్వజలాదు. లేదా టి.ఎ.ఎఫ్ఆర్.సి. ,కి అప్పీలేట్ అధికారిగా వ్యవహరించ జాలదు. (1981)1.ఎస్.సి.సి.,568లో ప్రచురితమైన. ఫర్టిలైజర్ కార్పొరేషన్ కా ంగర్ యూనియన్ (ఆర్.ఇ.జి.డి.) సింద్రి మరియు యూనియన్ ఆఫ్. ఇండియా , నందు అది గమనించబడినది :

"35........ మన మాంటేస్కీయన్ అధికార విభజన పద్ధతిలో, పాలనా యంత్రాంగములో న్యాయవ్యవస్థ యొక్క జోక్యము దోష రహితముగా ఉండదు. న్యాయస్థానము అతిక్రమణ లేక పరిత్యజించుట చేయజాలదు. న్యాయసమీక్ష యొక్క హద్దులు స్పష్టంగా నిర్వహించవలెను. ఎన్నడూ అతిక్రమించరాదు. ఒక ప్రభుత్వ సంస్థ యొక్క సంచాలక మండలి, సంకోచముతో

వ్యవహరించి, విజ్ఞతలో విఫలమైనప్పటికి , ఒక సూపర్ ఆడిటర్ లాగా, న్యాయస్థానము, సంచాలక మండలిపై చర్య తీసుకొన జాలదు. పాలనా యంత్రాంగము యొక్క చర్యలు , సహేతుకతతోకళంకము లేనివేనా, మరియు సముచితమైనదా కాదా మరియు , తదుపరి, పాలనా యంత్రాంగము నిర్దేశించిన నిబంధనలు వాస్తవముగా అనుసరించినదా అని పరీక్షించుటకు మాత్రమే వారి విధి పరిమితము.

18) న్యాయసమీక్ష వినియోగించుటలో , న్యాయ పాలకుల యొక్క సంయమనము , ఢిల్లీ రాష్ట్రము (ఎన్.సి.టి) మరియు సంజీవ్, (2005) 5 ఎస్.సి.సి. 181 నందు పరిశీలించబడినది.

"16......న్యాయ సమీక్ష యొక్క నియంత్రకు లోబడిపరిపాలనయంత్రాంగ చర్య ఉండుటకు,కారణములుమూడుగా సులభంగావర్గీకరించ వచ్చును. మొదటి కారణము 'చట్ట విరుద్ధత'రెండవది'హేతువిరుద్ధత' మరియుమూడవది 'పద్ధతిక్రమంలోఅనౌచిత్యము'.కౌన్సిల్ ఆఫ్ సివిల్ సర్వీసెస్ యూనియన్ మరియు మినిస్టర్ ఫర్సివిల్ సర్వీసెస్ (సి.సి.ఎస్.యు) గా సాధారణంగా పిలువబడుతున్న ఈ కేసులో ఇట్టి సూత్రములు ప్రత్యేక ఆకర్షణగా లార్డ్ డిప్లాక్ గుర్తించెను. సంబంధిత వాస్తవాలను గుర్తించకపోవుట , ఆలోచనకు సరిగా వినియోగించకపోవుట ద్వారా అధికారాన్ని వినియోగించినచో, అటువంటి అధికార వినియోగము లోపభూయిష్టమైనదని గుర్తించబడును. వాస్తవములో లేని అంశములు ఆధారంగా, స్పష్టమైన తప్పిదము ఉన్నప్పటికీ, ( శాసన సంబంధిత లేక పాలనా సంబంధిత) ఒక అధికారం వినియోగించబడినట్లైతే , అటువంటి అధికార వినియోగము నిష్ఫలమైనట్లే" .

19) ఆర్థిక విషయములలో క్లిష్ట అధికారిక నిర్ణయములు అవశ్యకముగా స్వానుభవము మరియు ప్రయోగాత్మకతపై ఆధారితమని నొక్కి చెప్పవలసిన అగత్యము లేదు. ఏ సూత్రములను అన్వయించుట ద్వారా గానీ, ఏవైనా కఠిన సూత్రముల పై గాని న్యాయతను పరీక్షింప జాలము. ఆర్థిక విషయములలో అధికారిక నిర్ణయమును , న్యాయ నిర్ణయము చేయునపుడు , న్యాయస్థానముకొంతమేర స్వేచ్ఛను అనుమతించవలెను. న్యాయసమీక్షలో కేవలం తప్పులు మాత్రమే కాక , ఏకపక్ష నిర్ణయములలో మాత్రమే కలుగ చేసుకొనవలెను. ప్రస్తుత చర్చలో , నిపుణులతో కూడిన శాసనబద్ధమైన సంస్థ చేసిన సిఫార్సులు, రాష్ట్ర ప్రభుత్వానికి సంతృప్తికరంగా లేనట్లయితే , అది పూర్తిగా వేరు విషయము ,అది మనకు సంబంధించిన విషయం కాదు. అందుచేత నాయస్థానము , అటువంటి నిపుణులు ఇచ్చిన సిఫార్సులు మరియు ప్రభుత్వముచే ఆమోదించబడిన వాటిని , ఏకపక్ష వైఖరి , అసహేతుకత , వక్రత ,

విషయంలో లేక చట్ట అతిక్రమణ వంటి వాటి విషయంలో తప్ప , జాగరూకతలో ఉండవలెను. వివాదాస్పద అంశములు మరియు లెక్కలు ప్రాంగణంలోనికి ప్రవేశించుట ద్వారా , ఎట్టి నిబంధనల , పద్ధతి క్రమముల అతిక్రమణలకు సంబంధించిన నివేదిక లేకుండగానే , టి.ఎ.ఎఫ్.ఆర్.సి. , ఈ విధముగా చేసి ఉండాల్సిందని, న్యాయస్థానము అప్పీలు ప్రాతిపాదికగా నిర్వర్తింప జాలదు. ఒక సంస్థ తన అధికార పరిధిని సక్రమంగా వినియోగించుకోనట్లయితే , అట్టి అంశమును , తాజా నిర్ణయాన్ని , కోరుతూ తిప్పి పంపుట ఒక్కటే మార్గము , మరియు అధికారుల యొక్క అధికారములను అతిక్రమించుట కాదు. పీర్లెస్ జనరల్ ఫైనాన్స్ మరియు ఇన్ వెస్ట్ మెంట్ కంపనీ లిమిటెడ్ మరియు బ్యాంక్ ఆఫ్ ఇండియా, (1992) 2 ఎస్.సి.సి. 343, లో ఈ క్రింది విధంగా గుర్తించబడినది :

"31. చట్టబద్ధమైన అధికారము దుర్వినియోగంజరుగకుండా చూడటం న్యాయస్థానం యొక్క విధి,అంతే కానిఆ అధికారానికి ఇవ్వబడిన కార్యాన్ని తానుగా వినియోగించుకొనుట కాదు. ఒక ప్రభుత్వ సంస్థకు ఇవ్వబడిన శాసన పరమైన అధికారములను వినియోగించుటలోవాటి యొక్కఉల్లంఘనలేకదుర్వినియోగముజరుగకుండా జాగ్రత్త వహించవలెను అనువిషయము చాలా చక్కగా పరిష్కరించబడినది. తనకు ఇవ్వబడినఅధికార పరిమితిలో ఉండవలెను. మంచి నమ్మకముతో మరియు సముచితముగా వ్యవహరించవలెను. నిపుణుల యొక్క అధికారానికి చెందిన ఆర్ధిక విధానములలో న్యాయస్థానములు కలుగ చేసుకొనరాదు. ఆర్ధిక విధానములపైతీర్పు ఇచ్చుట న్యాయస్థానముల అధికార క్రమము కాదు ,అది అవసర రీత్యా తప్పని సరిగా నిపుణుల సంస్థకు విడిచి పెట్టవలసినదే. అటువంటి అంశముల విషయంలో నిపుణులు కూడా తీవ్రంగా మరియు నిస్సందేహముగా విభేదించవచ్చును. నిపుణుల సహకారం లేకుండా న్యాయస్థానముకూడా పరిష్కరించ గలదని ఊహించ జాలము. "

20) భారత న్యాయ విజ్ఞాన శాస్త్రములో , రాజ్యాంగము సర్వోన్నతమైన చట్టము. సమస్త పాలనాధికార వర్గము , లేక శాసన సంబంధిత చర్యలు దాని ముందు పరీక్షకు గురికావలసిందే. అటువంటి చర్యలు, వాటి మాన్యత, మరియు వాటి సరిహద్దులు దాని నుండి స్వీకరించవలసి ఉన్నది. రాజ్యాంగ స్వభావానికి కట్టుబడి ఉండుటకు గాను, రాజ్యాంగ మిచ్చిన హక్కులకు భంగము కల్గించు ఎటువంటి చర్యనైనా న్యాయసమీక్ష చేయవలసిన అగత్యము ఉండును. రాజ్యాంగ స్వభావ నిర్మాణానికి విఘాతము లేనంత వరకు , న్యాయస్థానం సంయమనము పాటించవలెను , ప్రత్యేకంగా నిపుణుల కూటమికి చెందిన అంశముల విషయంలో , అలా లేనట్లైతే వ్యక్తి గత దృష్టితో కూడిన న్యాయ దృక్పతము అనిపించుకొనే ప్రమాదం ఉండును , అటువంటిది రాజ్యాంగ స్వభావానికి

విరుద్ధంగా అపోహలను వాస్తవాలుగా చిత్రించ వచ్చును. ఎంత నిష్కర్షగా , పాలన మరియు శాసన సంబంధ చర్యలను , పరిష్కరించాలని ప్రశ్నించే వివాదాలను తరచుగా న్యాయస్థానములు , న్యాయ నిర్ణయము చేయుచున్నవి. అందుచేత , న్యాయస్థానములు కొన్ని ప్రశ్నలకు న్యాయ పరిష్కారానికి తగినవి కావని, గుర్తించినవి, లేదా ఒక అంశము నందు వ్యక్తికి ప్రతిగా తీర్పు ఇచ్చుటకు , సామర్థ్యం ఆధారంపై, తిరస్కరించుట జరిగినది. **బాల్కో ఉద్యోగుల సంఘం మరియు కేంద్ర ప్రభుత్వము (2002)2ఎస్.సి.సి.,333**అను తీర్పు నందు నిపుణుల మండలి సిఫార్సులకు సంబంధించి , న్యాయపరమైన సంయమనము, ప్రత్యేకించి ద్రవ్య మరియు ఆర్థిక సంబంధిత అంశములలో ఈ క్రింది విధంగా అభిప్రాయపడినది :

"65.... ప్రశ్నించుటకు కోరిన వివాదాస్పద అంశము ఏమనగా, మదింపు పద్ధతి క్రమము తప్పుగా, నున్నది మరియు కొన్ని ఆస్తులు గణనలోనికి తీసుకొనబడలేదు , స్టేర్ లైట్ కంపెనీ ఇవ్వచూపిన 51% షేర్లు మరియు వారి నియంత్రణలో ఉన్న భాగస్వామ్య వాటాతోపాటు అసలు విలువను తెలుపుట లేదు. మూల్యాంకము కమీటీనిర్ణయించిన 551.5 కోట్ల రూపాయలు ధరను పరిగణించుట సరియైనదాకాదా అనువిషయం ఈ న్యాయస్థానమునకు చెందినది కాదు ,పరిపాలన సంబంధిత చర్యలను , న్యాయసమీక్షాధికారం వినియోగించునపుడు , సరియైన పద్ధతి క్రమాన్ని అనుసరించారా,లేదా మరియు, స్థిర పరిచిన రిజర్వు ధరనిరంకుశ రీతిలోతక్కువగా ఉందా,మరియు స్పష్టమైనఅంగీకార యోగ్యమా కాదా , అనునవి పరిశీలించవలెను.

XXXX XXXX XXXX XXXX

98. ద్రవ్య సంబంధిత విషయములపై సిద్ధాంతపరమైన నిర్ణయముల విషయంలో ఎటువంటి దర్యాప్తు లేక విచారణ చేయునపుడు, న్యాయస్థానము చాలా ఆలోచనతో చేయవలెను మరియు నిపుణులు చేయు తుది నిర్ణయాలలో , చట్ట విరుద్ధత ఉన్నదని సంతృప్తి చెందితే తప్ప ఆ నిర్ణయంమీద ఆక్షేపణకు తీవ్ర విముఖతతో ఉండవలెను.

21. ఇటువంటి అభిప్రాయాన్ని **ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము మరియు పి.లక్ష్మి దేవి** (2008) 4 ఎస్.సి.సి., 720, తీర్పు నందు వ్యక్తం చేయుట జరిగినది:

"80..... ఆర్థిక సంబంధిత మరియు క్రమబద్ధీకరణ చట్టముల విషయంలో న్యాయస్థానము, న్యాయ పరమైన సంయమనము పాటించవలెను మరియు ఎక్కువ ఉదారత శాసనము యొక్క రాజ్యాంగ పరమైన అంశములను నిర్ణయించుటలో పాటించవలెను. ఎందు వలన అనగా న్యాయస్థానము ఆర్థిక లేక పరిపాలనా నిపుణులను కలిగి ఉండవు. ఈ విషయంలో

ఎటువంటి నిపుణత కలిగి ఉండదు , ఈ ప్రత్యేక నైపుణ్యతా యుగంలో , ఆ రంగమునకు చెందిన నిపుణులను సంప్రదించిన తరువాత, రాజకీయలలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరిస్తున్న సందర్భంలో, నాయస్థానము, పాలన మరియు శాసన రంగములోనికి , దురాక్రమణ చేయుట మరియు తన స్వంత అభిప్రాయములు,జ్ఞానమును బలంవంతంగా రుద్దు ప్రయత్నము పూర్తిగా తెలివి తక్కువ తనము" .

22. ప్రత్యేక రంగానికి చెందిన నిపుణులు, ఆర్థిక మరియు ద్రవ్య సంబంధిత అంశములపై నివేదికల విషయంలో న్యాయ సంబంధితమైన సంయమనము అవసరం అను విషయం. **తమిళనాడు జనరేషన్ మరియుడిస్ట్రిబ్యూషన్కార్పొరేషన్ మరియు సి.ఎస్.ఇ.పి.డి.ఐ. , త్రిషే కన్ సోర్టియ్ ,** (2017)4ఎస్.సి.సి.318, నందు ఈ క్రింది విధముగా నిర్ణయించబడినది :

"36..... ఈ తరుణములో , క్లిష్టతరమైన ద్రవ్య మూల్యాంకనములో, న్యాయస్థానము సంయమన సిద్ధాంతము ఉపయోగించవలెను. అని చెప్పుట మన బాధ్యత. ఎన్నో దృక్పథములు , షరతులు అత్యవసరములను వాస్తవీకరించాలి . ఇటువంటి లెక్కలు, ఆ రంగమునకు చెందిన, విషయ జ్ఞానము, నైపుణ్యము కలిగిన నిపుణులకు వదిలి వేయుట మంచిది. వేలం పాట దారుడి సామర్థ్యము, నిపుణత మరియు ప్రాజెక్ట్ పూర్తి చేయగల పాటవం పై అవగహన ,వంటివి ఆర్థిక నిపుణులకు మరియు సంప్రదింపు సేవలు అందించు వారికి వదిలి వేయవలెను. న్యాయ సమీక్షాధికార వినియోగంలో, న్యాయస్థానం వాస్తవంగా అటువంటి ప్రపంచంలోనికి ప్రవేశించరాదు. సంప్రదింపు సేవలు అందించు వారి మదింపు పై మనము న్యాయ నిర్ణయము చేయజాలము. ఇది వక్రతతో కూడినదని , లోపముతో ఉన్నదని ,అర్థవంతమైనదికాదని, మేము చెప్పజాలమని అంటే సరిపోతుంది".

23. **టి.ఎమ్.ఎ. పై ఫౌండేషన్ మరియుకర్ణాటక రాష్ట్రము మరియు ఇతరులు**(2002) 8.ఎస్.సి.సి., 481 తీర్పునకు , ఇస్లామిక్ అకాడమీ ఆఫ్ ఎడ్యుకేషనుకు తదుపరి భాగము , దీనిని అర్థం చేసుకొనుటలోని అనేక ధృక్కోణములు , అనేక వాజ్యములకు దారి తీసినది. టి.ఎ.ఎఫ్.ఆర్.సి.చే చేయబడిన ఫీజు నిర్ధారణ , ప్రతికూల అధికార వినియోగము కాదు , విద్యార్థులశ్రేయస్సుకై పోటీ వలన, విద్యాసంస్థలు, మరియు సమాజము యొక్క నాణ్యమైన విద్య అందుబాటుకై కోరిక మరియు ఆవశ్యకత అను వీటి మధ్య ఫీజు నిర్మాణంలో సమతూకం కాపాడుటకు ఉద్దేశించినది అవకాశములలో సముచితత్వము అనే ఉన్నత భావన , ఇందులో భాగము మాత్రమే. మరియు విద్యాభ్యాసానికి సులభమైన అందుబాటు , ఇది స్పష్టమైన ప్రకటన మరియు రాజ్యాంగ పరమైన లక్ష్యము. హక్కు కొరకు సవాలు చేయుట మరియు వేరొక అభిప్రాయమునకు అవకాశం ఉండుననే

భావనతో దానిని అనుచిత జోక్యముతో సమానము చేయుట , మరియు ఒక నిపుణుల కమీటీ సిఫార్సులలో అనుచిత జోక్యము అనువిషయం సమర్ధనీయము కాదు. గణాంక సూత్రములు మరియు ఆర్ధిక శాస్త్రమునకు లేక ప్రాధమిక హద్దులకు విరుద్ధముగా , టి.ఎ.ఎఫ్.ఆర్.సి. , ప్రవర్తించినట్లుగా,చెప్పెడి ఎవరి వాజ్యము కాదు. ఈ సందర్భంలో **,మోడ్రన్ స్కూల్ మరియు యూనియన్ ఆఫ్ ఇండియా** (2004) 5 ఎస్.సి.సి. 583 , ఈ క్రింది పరిశీలనలు తీసుకొనబడినవి , మరియు ఉదహరింపబడినవి.

“20. పైన పేర్కొన్న వాదనలలో మాకు విశిష్టత కనుపించుట లేదు. ఈ క్రింది నిబంధనలు పరిశీలించుటలో గుర్తింపవలసిన విషయం, నేటికి, మనకు సాధారణంగా ఆమోదింపబడిన గణాంక సూత్రములు (జి.ఎ.ఎ.పి.) కలవు. పైన చెప్పబడినట్లు వాణిజ్య పద్ధతి పై విద్యను నడుపుట కొన్ని సంవత్సరములుగా సమస్యాత్మక విషయముగా మారినది.లాభాపేక్ష లేని సంస్థలే/వ్యాపార దృష్టి లేని సంస్థలు నిర్వహించే ప్రతీ విద్యా సంస్థలు , వారికి వర్తించే గణాంక సూత్రములు పాటించుటను నొక్కి చెప్పుట ద్వారా విద్యను వాణిజ్య పద్ధతిలో నడుపుటనునిర్మూలించు పద్ధతులలో ఇది ఒకటి.

XXXX XXXX XXXX XXXX

51. నిర్వివాదముగా , విద్యార్ధులకు అందుబాటులో ఉన్న విద్యా ప్రమాణములు , పాఠ్యాంశప్రణాళిక మరియు ఇతర అంశములు వంటిని ఫీజు నిర్మాణము నిర్ణయించుటకు సంబంధమైనవి. ఈ విషయములో నైపుణ్యత లేని న్యాయస్థానములు మరియు/లేక న్యాయ సమీక్షా సూత్రముల దృష్ట్యా లేక వారి స్వంత పరిమితులు దృష్టిలో,ఖచ్చితమైన ఫార్ములాను నిర్ధారించుట నుండి, ఎల్లప్పుడు దూరాన్ని పాటించవలెను. అటువంటి కసరత్తు నిర్వహించునప్పుడు ఒక్కొక్క సంస్థ యొక్క వాజ్యముల విషయంలో , వాటి పురోభివృద్ధికి ప్రణాళికలు , మరియు ఎన్నో ఇతర అంశములు పరిగణించవలసిన అగత్యము ఉన్నది. ఇస్లామిక్ ఎకాడమీ ఆఫ్ ఎడ్యుకేషన్, తీర్పు నందు , రాజ్యాంగ ధర్మాసనము ఇంతకు పైన గమనించినట్లుగా, సరియైన శాసనము ఏర్పాటుకు లోబడి , రెండు కమిటీలను , అందు ఒకటి ఫీజు నిర్మాణము యొక్క నిర్ధారణ ఏర్పాటుకు, ఉత్తర్వులు ఇవ్వబడినవి. ఈ న్యాయస్థానము , టి.ఎమ్.ఎపై ఫౌండేషన్ మరియు ఇస్లామిక్ ఎకాడమీ ఆఫ్ ఎడ్యుకేషన్ వంటి , రెండు తీర్పులలోనూ ,అల్పసంఖ్యాక వర్గము , మరియు ఎయిడ్ – లేని ప్రభుత్వేతర విద్యాసంస్థలు. భవిష్యత్తు విద్యాభివృద్ధి కొరకు సమంజసమైన మిగులు నిధులు ఏర్పరచుకొను హక్కులను సమర్ధించుట జరిగినది.”

24) ఈ చర్చకు ముగింపు పలికే ముందు , సరియైన ఫీజు నిర్మాణ నిర్ధారణ కొరకు , హైకోర్టు చూపిన కారణములు దృష్ట్యా **,డి.ఎన్. జీవరాజ్ మరియు ప్రధాన కార్యదర్శి** , **కర్ణాటక ప్రభుత్వము**(2016)2 ఎస్.సి.సి. , 653 , తీర్పులో చేసిన పరిశీలన బట్టి ప్రయోజనకరమైన , సూచనలు చేసుకొన వచ్చును:

"43 దీనికి కొంత కొనసాగింపుగా , శాసన బద్ధమైన అధికార వర్గము ,కొన్ని అంతర్గత మరియు బయటి నుండి వత్తిడులు వలన ,స్వతంత్రమైన లేక నిష్పాక్షికమైన నిర్ణయము తీసుకొనలేక పోవచ్చును, అను అభిప్రాయమునకు న్యాయస్థానము వచ్చినచో , ఆ నిర్ణయానికి రావటానికి తన కారణములు చెప్పవలెను. శాసనబద్ధమైన అధికార వర్గము ఒక నిర్ణయము తీసుకొను విషయంలోఅశక్తులుగా చేయుట ,ఎల్లప్పుడు పరీక్షకు గురి కావలసినదే , న్యాయస్థానము యొక్క అటువంటి కారణములు సరిపడినన్ని లేనిచో , అటువంటి నిర్ణయములు శాసనబద్ధమైన అధికారిక నిర్ణయమును అధిగమించి నచో , అటువంటి నిర్ణయము ఎల్లప్పుడు రద్దు కావలసిందే. ఒక వేళ సమాధాన పరిచే కారణములుఐనట్లైతే , కొన్ని ప్రత్యేక సందర్భాలలో , శాసనబద్ధమైనఅధికారమునకు వదిలేయకుండా ,న్యాయస్థానము నిర్ణయము చేయవచ్చును. ఏమైనప్పటికి, శాసనబద్ధమైన అధికారము యొక్క నిర్ణయము చేయు అధికారమును స్వాధీన పర్చుకొనుట, అత్యంత ప్రత్యేక పరిస్థితిలో మాత్రమే కాని, వాడుక వ్యవహారంగా కాదు అని జాగ్రత్త వహించాలి. "

25) నాలుగు ఆధారములపై , టి.ఎ.ఎఫ్.ఆర్.సి. నుండి నిర్ణయములు తీసుకొను పద్ధతి క్రమాన్ని స్వాధీన పర్చుకొను విషయాన్ని సమర్ధించుకొనుటను,హై కోర్టు, (1986) 2ఎస్.సి.సి., 679 నందలి **కంట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా గ్యాన్ ప్రకాష్, న్యూఢిల్లీ మరియొకరు మరియు కె.ఎస్.జగన్నాధన్ మరియు మరియొకరు, మరియు(2008) 8.ఎస్.సి.సి., 395 నందలిబద్రీనాథ్ – మరియు గవర్నమెంట్ ఆఫ్ తమిళనాడు మరియు ఇతరులు** తీర్పులపై హై కోర్టు ఆధారపడెను. మా అభిప్రాయం ప్రకారం ,ఈ రెండు కేసులలో వారి యొక్కవాస్తముల దృష్ట్యా , ఈ తీర్పులు సంపూర్ణంగా విశిష్టమైనవి. మరియు ప్రస్తుత కేసులో తత్సంబంధమైన ప్రశ్నకు ఎటువంటి సంబంధము లేదు. కె.ఎస్. జగన్నాధన్ ( పైన చెప్పిన ) సబార్డినేట్ ఎక్కౌంట్స్ కేసు సర్వీసు పదోన్నతికి చెందినది బద్రీనాథ్ (పైన చెప్పిన)కేసు సూపర్ టైమ్ – స్కేలుకు పదోన్నతికిసంబంధించిన విషయము ప్రభుత్వంచే ఆమోదించబడిన , వివిధ రంగానికి చెందిన నిపుణులతో కూడిన , శాసనబద్ధమైన కమీటీ చేసిన ఆర్ధిక సిఫార్సులకు సంబంధమైన ప్రస్తుత వివాదానికి , పైన చెప్పిన

రెండు కేసులు సంగతమైనవి కాజాలవు. అందువలన , మేము , ప్రస్తుత కేసుకు సంబంధించిన వాస్తవములను బట్టి , అందుబాటులో ఉన్న రికార్డుల నిరూపణ వలన ,మా యొక్క ధృడమైన అభిప్రాయములో హైకోర్టు వెల్లడించిన , ఈ నాలుగు ఆధారములో ఒక్కటి కూడా టి.ఎఫ్.ఎ.ఆర్.సి.,యొక్క నిర్ణయములు చేయు అధికార పరిధి , హైకోర్టుయొక్క అతిక్రమించిఆదేశించ గల విశేషమైన కేసుతో, ఆదేశాధికారములకు ప్రాతిపదిక కాజాలదు.

26) అందుచేత , మేము , చర్చించిన కారణముల వలన , హైకోర్టు టి.ఎ.ఎఫ్.ఆర్.సి. , యొక్క సిఫార్సుల విషయములో జోక్యము చేసుకొనుట ద్వారా , తన యొక్క అధికార పరిధిని అతిక్రమించినదని నిర్ణయించు చున్నాము. హై కోర్టు యొక్క ఉత్తర్వులు రద్దు చేయబడినవి. తేదీ. 04-02-2017 నాటి టి.ఎ.ఎఫ్.ఆర్.సి., యొక్క బ్లాకు పిరియడ్ 2016-2017 మరియు2018-2019కు చెందిన సిఫార్సులు, పూర్వ స్థితికి తీసుకురాబడినవి.

27) తేదీ . 27-06-2017 నాటి హై కోర్టు జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులు దృష్ట్యా , ప్రతివాది విద్యాసంస్థలు సమర్పించిన పూచీలను , అమలులో ఉంచాలని క్రియా శీలమైనవిగా చేయవలసినదని,విద్యార్థుల శ్రేయస్సు కొరకు న్యాయపరమైనచర్యలు తీసుకొనవలెనని ఉత్తర్వులు జారీ చేయబడినవి.

28) అప్పీళ్లు అనుకూలముగా నిర్ణయించబడినవి ఖర్చులు ఎటువంటి ఇవ్వబడలేరు.

న్యాయమూర్తి
(అరుణ్ మిశ్రా)

న్యాయమూర్తి

(నవీన్ సిన్హా)

న్యూఢిల్లీ

జూలై 01, 2019.

**గమనిక :** స్థానిక భాషలో అనువదించబడిన తీర్పు అతడు/ఆమె యొక్క స్థానిక భాషలో అర్ధం చేసుకోవడానికి మాత్రమే పరిమితము.ఇది ఏ ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగించరాదు. అనువదించిన స్థానిక భాష తీర్పు మూలము ఆంగ్లము గల తీర్పు ప్రామాణికమైనది.